

# జనసంద్రంతో నవీన్ యాదవ్ నామినేషన్

సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీల నామినేషన్ ప్రక్రియ జోరందుకుంది. మొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ వేయగా.. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లో మంత్రులు వివేక్ వెంక టస్వామి, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, రహ మతనగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు యూసుఫ్గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీగా ర్యాలీ తీశారు. ర్యాలీకి పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి



వచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత బరిలో ఉన్నారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోకల్ కావటం ఆసక్తిగా మారింది. ఈ ముగ్గురు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోనే పోటీచేస్తూ వస్తున్నారు. స్థానికంగా ముగ్గురికి పట్టున్న ప్రాంతం కావటంతో ఉప ఎన్నిక ఆసక్తిగా ఉత్కంఠగా మారింది.

**ఇప్పటికే రెండు సార్లు నవీన్ యాదవ్ పోటీ..**

41 ఏండ్ల నవీన్ యాదవ్ హైదరాబాద్లోని యూసఫ్గూడకు చెందిన వారు... బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్... తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఆయన 2014లో మొదటిసారి మజ్లిస్ పార్టీ తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీచేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిచెందారు. 2018లో ఇక్కడి నుంచే ఇండిపెండెంట్గా పోటీచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు.



**జూబ్లీహిల్స్లో అభివృద్ధి నవీన్ తోనే సాధ్యం: ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ**

పదేండ్ల పాటు రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ వేసిన సందర్భంగా షేక్పేట తహసీల్దార్ కార్యా లయం వద్ద ఎంపీ అసదుద్దీన్ నవీన్ యాదవ్ ను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నవీన్ యాదవ్ నువ్వు గెలవాలన్నారు. అన్నివర్గాలను కలుపుకొని పోవాలంటూ సూచించారు. నామినేషన్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల దృష్టిని మళ్లించేం దుకే బీఆర్ఎస్ ఓటుచోరీ అంశాన్ని ముందరేసుకుందన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రజలకు ఏం చేశాయో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము రెండేండ్లలో ఏం చేశామోచెప్తామని వివరించారు. ప్రజాభిప్రాయం మేరకే నవీన్ యాదవ్కు టికెట్ కేటాయించినట్టు చెప్పారు. కంటోన్మెంట్లో శ్రీగణేష్ను గెలిపించినట్టుగానే జూబ్లీహిల్స్లో నవీన్ యాదవ్ను గెలిపించాలని కోరారు. తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతోందని, జూబ్లీహి ల్స్లో సమస్యలన్నీ తీర్చిదిద్దుతామని చెప్పారు.

- యూసఫ్ గూడ నుంచి ఆర్డీఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ
- నామినేషన్లో పాల్గొన్న మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి
- నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ
- జూబ్లీహిల్స్ అభివృద్ధి నవీన్ యాదవ్తో నేనని స్పష్టీకరణ
- నవీన్ యాదవ్ కు మద్దతుగా కాంగ్రెస్ లో భారీగా చేరికలు
- ఇప్పటికే రెండుసార్లు పోటీ చేయడంతో అందరికీ సుపరిచితమే
- ఈ ఉప ఎన్నికలో ప్రజలు ఆశీర్వదించాలి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్



**ప్రజలు ఆశీర్వదించాలి : నవీన్ యాదవ్**

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనకుకు టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు ధన్య వాదాలు తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధితో జూబ్లీహిల్స్లో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ని అత్యధిక మెజారిటీతో గెలిపించబోతున్నారన్నారు. నవీన్ యాదవ్ నామినేషన్ కార్యక్రమంలో కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




**నవీన్ కు మద్దతుగా కాంగ్రెస్ లో చేరికలు:**

ఎన్నికల వేళ బీఆర్ఎస్కు షాక్ఇచ్చారు పలువురు మహిళా నాయకులు. బీఆర్ఎస్ నుండి పలువురు మహిళా నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్కు మద్దతుగా కాంగ్రెస్లో చేరారు. యూసఫ్గూడ డివిజన్, శ్రీకృష్ణానగర్కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు, ఆదిలక్ష్మితోపాటు వెంకటేశ్వర రెడ్డి, కుమారి, అనిత, జలజ, రేణుక, తేజ కుమారి, మరికొందరు నేతలు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ఇన్చార్జి మంత్రులు పాల్గొన్నారు.





